No. of Printed Pages : **8**

# 9002

Register Number | | | | | | |

# Language — Part I — TELUGU

Time Allowed : 3.00 Hours ] [ Maximum Marks : 90

**సూచనలు :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి **నీలం** లేదా **నలుపు** రంగు సిరా మాత్రమే ఉపయోగించండి. చిత్ర పటాలకు పెన్సిల్ ఉపయోగించండి.

**గమనిక :** జవాబులు వివరముగను, సూచించిన విధముగను, స్పష్టముగను, సరళముగను వ్రాయవలెను.

## భాగం - I / PART - I

కింది **ప్రశ్నలన్నింటికి** సరియైన జవాబులు రాయండి. **14x1=14**

Answer **all** the questions.

**1.** మహాభారతంలోని పర్వాల సంఖ్య :

(అ) 17 (ఆ) 15 (ఇ) 18 (ఈ) 16

**2.** 'కవిబ్రహ్మ' బిరుదాంకితుడు :

(అ) ఎర్రన (ఆ) నన్నయ (ఇ) మారన (ఈ) తిక్కన

**3.** నీతి చంద్రిక ఎవరి రచన :

(అ) గురజాడ (ఆ) చిన్నయసూరి (ఇ) శ్రీశ్రీ (ఈ) విష్ణుశర్మ

[ Turn over

4. పోతన మాతృమూర్తి :

(అ) లక్కమాంబ (ఆ) కుసుమాంబ (ఇ) భ్రమరాంబ (ఈ) వాసవాంబ

5. గంధం అప్పారావు జన్మించిన సంవత్సరం :

(అ) 1925 (ఆ) 1927 (ఇ) 1928 (ఈ) 1926

6. హరికథా పితామహుడు :

(అ) ఆదిభట్ల నారాయణదాసు (ఆ) నరసింహదాసు

(ఇ) బ్రహ్మానందదాసు (ఈ) ఉమాకాంతదాసు

7. దుర్వాసుని వెంబడించినది :

(అ) పాశుపతం (ఆ) సుదర్శన చక్రం (ఇ) బ్రహ్మాస్త్రం (ఈ) గాండీవం

8. తెలుగులో మొట్టమొదటి నవల :

(అ) ఏకవీర (ఆ) రామచరిత్ర (ఇ) రాజశేఖర చరిత్ర (ఈ) హిమబిందు

9. చెన్నపట్టణ ప్రస్తావన కలిగిన కావ్యం :

(అ) వసుచరిత్ర (ఆ) మనుచరిత్ర (ఇ) నైషధం (ఈ) ఉషాపరిణయం

10. పయోముఖ __________.

(అ) సాము (ఆ) విషకుంభం (ఇ) అర్పణం (ఈ) సేతు బంధనం

11. 'ధరణీశుడు' – సంధి :

(అ) వృద్ధి సంధి (ఆ) గుణ సంధి (ఇ) యణాదేశ సంధి (ఈ) సవర్ణదీర్ఘ సంధి

12. రవిచంద్రులు – సమాసము :

(అ) రూపక (ఆ) ద్వంద్వ (ఇ) బహువ్రీహి (ఈ) ద్విగు

13. చిరుతొండనంబి కుమారుడు :

(అ) గుణశర్మ (ఆ) సిరియాలుడు (ఇ) రత్నాకరుడు (ఈ) సుధాముడు

14. సరియైన దానిని గుర్తించండి.

(అ) కురుపాండవ విద్యాభ్యాసం – నన్నయ

(ఆ) వివేకం – గంధం అప్పారావు

(ఇ) తెలుగు తల్లి – బమ్మెర పోతన

(ఈ) అంబరీషోపాఖ్యానం – తిక్కన

**భాగం - II / PART - II**

**విభాగం - 1 / SECTION - 1**

కింది వానిలో **ఏవేని మూడింటికి** జవాబులు రాయండి. **3x2=6**

Answer **any three** from the following questions.

15. మేధాతిథి పుత్రుడిని ఏమని ఆజ్ఞాపించెను ?

16. బానిసత్వ లక్షణాలేవి ?

17. మీ పాఠ్యభాగ గేయం ఆధారంగా కృష్ణదేవరాయల గురించి రాయండి.

18. దుర్వాస మహర్షి కోపానికి గల కారణమేమి ?

[ Turn over

## విభాగం - 2 / SECTION - 2

కింది వానిలో **ఏవేని రెండింటికి** జవాబులు రాయండి. **2x2=4**

Answer **any two** from the following questions.

19. మైలాపూర్ గురించి తెల్పండి.

20. హరికథ గురించి రాయండి.

21. వీరేశలింగం గారు నడిపిన పత్రికల గురించి రాయండి.

## విభాగం - 3 / SECTION - 3

కింది వానిలో **ఏవేని ఏడింటికి** సరియైన జవాబులు రాయండి. **7x2=14**

Answer **any seven** from the following questions.

22. సమాసము పేరు రాయండి.

(అ) అమృతము (ఆ) నకులసహదేవులు

23. సంధి పేరు రాయండి.

(అ) ప్రత్యక్షము (ఆ) రాముడతడు

24. వచనాలు రాయండి.

(అ) పర్వతము (ఆ) ఆభరణాలు

25. విభక్తి ప్రత్యయాలను రాయండి.

(అ) ప్రథమా విభక్తి (ఆ) పంచమీ విభక్తి

26. వాచకాలను రాయండి.

(అ) చంద్రిక (ఆ) భీష్ముడు

**27.** పురుషాలను రాయండి.

(అ) మేము (ఆ) ఆమె

**28.** వాక్యాలను పూరించండి.

(అ) కథ కంచికి __________.

(ఆ) మొక్కై వంగనిది __________.

**29.** తెలుగులోనికి అనువదించండి.

(అ) Discovery (ఆ) Proverb

**30.** వాక్యాలను క్రమపద్ధతిలో రాయండి.

(అ) తెలుగు దేశ లెస్స భాషలందు

(ఆ) పనులు ధరలోన సమకూరు సాధనమున

## భాగం - III / PART - III

### విభాగం - 1 / SECTION - 1

కింది వానిలో **ఏవేని రెండింటికి** జవాబులు రాయండి. **2x4=8**

Answer **any two** from the following questions.

**31.** తెలుగు తల్లి పాఠ్యభాగమాధారంగా తిక్కన, వేమనల గురించి రాయండి.

**32.** అంబరీషుని భక్తి తత్త్వాన్ని తెల్పండి.

**33.** హనుమంతుడు సముద్రాన్ని దాటడానికి సిద్ధమైనపుడు ప్రకృతి ఎలా స్పందించింది ?

**34.** అర్జునుడు ద్రోణునకు ప్రియ శిష్యుడు ఎట్లయ్యెను ?

[ Turn over

## విభాగం - 2 / SECTION - 2

కింది వానిలో **ఏవేని రెండింటికి** జవాబులు రాయండి. 2x4=8

Answer **any two** from the following questions.

**35.** 'పల్లెటూర్లే దేశానికి వెన్నెముక' వివరించండి.

**36.** పొట్టి శ్రీరాములు గారి బాల్యం గురించి రాయండి.

**37.** వీరేశలింగం గారు స్థాపించిన పాఠశాలల గురించి రాయండి.

**38.** వలలో చిక్కుకున్న జింకను కాకి ఏ విధంగా తప్పించెను ?

## విభాగం - 3 / SECTION - 3

కింది వానిలో **ఏవేని మూడింటికి** జవాబులు రాయండి. 3x4=12

Answer **any three** from the following questions.

**39.** అతిశయోక్తి – అలంకారమును వివరించండి

**40.** మత్తేభము – ఛందస్సును వివరించండి.

**41.** ఆంధ్రీకరించండి.

(i) All that glitters is not gold.

(ii) Health is wealth.

(iii) Better buy than borrow.

(iv) Barking dogs seldom bite.

**42.** కింది వచనమును చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

దక్షిణ భారతదేశంలోని తమిళనాడు రాష్ట్రానికి చెందిన తంజావూరు శిల్పకళలకు ప్రసిద్ధి. తంజావూరులో బృహదీశ్వరాలయాన్ని మొదటి రాజరాజ చోళుడు నిర్మించాడు. ఇది శిల్పకళలకు ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ దేవాలయాన్ని రాజరాజేశ్వరం, పెరియ వుడయార్ కోయిల్, పెరియ కోయిల్, దక్షిణ మేరు అని కూడా అంటారు. ద్రావిడుల శిల్పకళను ప్రతిబింబింపచేసే బృహదీశ్వరాలయం "ప్రపంచ వారసత్వ సంపద"గా ఐక్యరాజ్య సమితికి చెందిన UNESCO గుర్తించినది. బృహదీశ్వరాలయం భారతీయ శిల్పకళా చాతుర్యానికి, కట్టడాల నిర్మాణ చాకచక్యానికి అద్భుతమైన మచ్చుతునక.

**ప్రశ్నలు :**

(i) తంజావూరు దేనికి ప్రసిద్ధి ?

(ii) బృహదీశ్వరాలయాన్ని నిర్మించింది ?

(iii) బృహదీశ్వరాలయాన్ని ఏమని అంటారు ?

(iv) ప్రపంచ వారసత్వ సంపదగా బృహదీశ్వరాలయాన్ని గుర్తించింది ?

**43.** "తల్లిని మించిన దైవము లేదు" – మీ మాటల్లో రాయండి.

## భాగం - IV / PART - IV

కింది ప్రశ్నలకు **రెండు పుటలకు మించకుండా** జవాబులు రాయండి. **3x6=18**

Answer the following questions **not** exceeding **two pages**.

**44.** (a) 'కురుపాండవ విద్యాభ్యాసం' పాఠ్యభాగ సారాంశం రాయండి.

**లేదా**

(b) 'స్వాతంత్ర్యం' పాఠ్యభాగ సారాంశం రాయండి.

**45.** (a) మీ పాఠ్యభాగమాధారంగా నీతి చంద్రికలోని మిత్రలాభం కథను వివరించండి.

**లేదా**

(b) 'నలభీమపాకం' కీలు బొమ్మ జాతీయాలను వివరించండి.

**46.** (a) 'చైతన్య నవ చైతన్యానికి రేపటి తరానికి ప్రతినిధి' – వివరించండి.

**లేదా**

(b) తెలుగు సామెతల్లో హాస్యం వివరించండి.

## భాగం - V / PART - V

**47.** (a) కింది పద్యాన్ని పాదభంగము లేకుండా రాయండి. **4+2=6**

వాసవ నందనుండు ...................... నిశ్చితాత్ముడై.

(b) కింది పద్యపాద ఖాళీలను పూరించండి.

సిరిగల వానికి చెల్లును

..............................

తిరిపమున కిద్దరాంఢ్రా

.............................

- o O o -